
# పెంపకం



**వియోగి**

**మానవ సంబంధాలన్నీ రుణానుబంధాలే అని ఒక వేదాంతి ఒకసారి వ్యాఖ్యానించాడు. అందుకు బదులుగా ఓ పెస్సిమిస్టు దారుణ సంబంధాలు అని అర్థం వచ్చేట్లు మానవ సంబంధాలన్నీ దారుణానుబంధాలే అని సర్ది చెప్పాడు. ఇంకో ఆర్థికవేత్త తాజాగా మానవ సంబంధాలన్నీ ఆర్థికబంధాలే అని వివరించాడు.**

కొందరు 'పైసా మే పరమాత్మ హై' అని అంటే ఇంకొందరు 'పరమాత్మ మే పైసా హై' అంటారు.

ఏది ఏమైనా మా సుబ్బారాయుడు మటుకు పరమాత్మకంటే పైసలకు ఎక్కువ విలువ ఇస్తాడు. అంటే ధనం లేనినాడు జీవితానికి ఇంధనమే ఉండదు. బ్రతుకుబండి సాగదు అంటాడు.

చాలామంది సుబ్బారాయుడును పిసినారి అని అనుకుంటారు. అపార్థం చేసుకొంటున్నారు. కర్ణాకర్ణిగా ఆ స్టేట్‌మెంట్ విన్న సుబ్బారాయుడు దాన్ని ఖండించాడు. తన దానకర్ణ గుణం వెల్లడించటానికి సుబ్బా రాయుడు పితృదేవతల పేర్లు చెప్పి చినిగి పోయిన తన బాల్యంనాటి చింకి చాపలు, చింకి లుంగీలు బిచ్చగాళ్ళకు అడిగి మరీ దానం చేశాడు.

నెలకొకసారి రెండు పావలాలు సాయిబాబా గుడి దగ్గరున్న బిచ్చగాళ్ళకు దానం చేసి డేటు, టైము తన డైరీలో రాసుకుని తనను అనవసరంగా అపార్థం చేసుకునేవాళ్ళకు చూపుతూ ఉంటాడు.

భోజనం టైముకొచ్చిన బంధుమిత్రుల్ని ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటాడు.

"ఏమేవ్ ఇంట్లో ఏమైనా కూడు మిగిలిందా? కనీసం చద్ది దాచిపెట్టావా?" అని భార్యను గదమాయిస్తూ ఉంటాడు.

"తమరి స్టేటస్‌కు మా ఇంట్లో ఎందుకు భోంచేస్తారులేండి" అని కొందరిని అంటే "అయ్యా! మీరు పెద్దలు, పూజ్యులు. మీకు మా ఇంట్లో భోజనం పెట్టించి అవమానం చేయలేను" అని మరికొందరిని వినయంగా మనవి చేసుకుంటాడు.

"అయినా ఈ వేళ వస్తూ, తమరు భోంచేయకుండా వచ్చేటంత వాజమ్మలు అని నేను అనుకోను లేండి. తప్పకుండా మీరు భోపంచేసే వచ్చి ఉంటారు." అని కొందరిని పరామర్శిస్తాడు.

ఇంక జిడ్డులాంటి కేసు తగిలినప్పుడు తప్పనిసరయితే "ఒసేవ్ పొద్దున అన్నంలో బల్లి పడింది కదా! ఆ బల్లిని పారేశావుగా – ఆ అన్నం దాచిపెట్టావుగా – సమయానికి అన్నయ్యగారు వచ్చారు. ఆ అన్నంలో కూసింత మజ్జిగనీళ్ళు వేసిపెట్టు. బాగా ఆకలిమీద ఉన్నట్లున్నాడు" అని ప్రేమగా వచ్చినవాళ్ళను భోజనానికి ఆహ్వానిస్తాడు.

పులి కడుపున పులిపిల్ల పుడుతుందనుకోవడం పొరపాటు. సింహం పిల్ల పుట్టింది.

# నైటీల సెలక్షన్

* వీలైనంతవరకూ కాటన్ నైటీలు ధరిస్తే సౌకర్యముగా వుంటుంది. క్లాత్ ఎక్కువ మందంలేకుండా పలుచగా మృదువుగా వుండాలి. గరుకుగా, చర్మానికి రాపిడి కలిగించకుండా ఉండాలి. ఫెదర్‌టచ్‌తో వుండాలి. నైటీలకు పూసలు, నగిషీలు, ఆర్టిఫిషియల్ స్టిచ్చింగ్ వర్క్ లేకుండా ప్లెయిన్‌గా, సింపుల్‌గా వుంటే ఎంతో హాయిగా వుంటాయి. పూసలు, ఎంబ్రాయిడరీలాంటి వర్క్‌వల్ల శరీరానికి గుచ్చుకుని నిద్రపోయేటప్పుడు ఇబ్బంది కరంగా వుండవచ్చు.
* నైటీలకు ఓపెన్ దగ్గర హుక్స్, బటన్స్ లేకుండా రెండు త్రెడ్స్ వేసుకుంటే నిద్రలో అటు ఇటు దొర్లినప్పుడు గుచ్చుకోకుండా ఫ్రీగా, కంఫర్టబుల్‌గా వుంటాయి. మునుపైతే నైటీలను నడుముదగ్గర తాళ్ళతో కట్టుకునేవాళ్ళు. ఇప్పుడు నడుము దగ్గర కట్టకుండా అలాగే వదిలేస్తున్నారు. ఇలా అయితేనే బాగుంటాయి.
* నైటీలను ఎక్కువగా రెడీమేడ్‌లోనే కొంటుంటారు. క్లాత్ కొని కుట్టించుకోవడం చాలా తక్కువ. ప్రత్యేకమైన అభిరుచులు వుండేవాళ్ళు తమ అభిరుచులకు అనుగుణంగా క్లాత్ కొని కొత్త కొత్త రకాలుగా నైటీలు కుట్టించుకోవచ్చు. రెడీమేడ్ నైటీల స్టిచ్చింగ్ గట్టిగా వుండదు. అందువల్ల రెడీమేడ్ నైటీలు కొన్నప్పుడు ఇంకో వరసలో గట్టిగా స్టిచ్చింగ్ వేయించుకోవాలి.
* నైటీలు వేసుకున్నాక నడకలో ఎలాంటి ఇబ్బంది కలిగించకూడదు. వంట చేసుకునే సమయంలో చీరకంటే నైటీ అయితే అనుకూలంగా వుంటుంది.



* శరీరానికి చక్కగా అమరే నైటీని ఎంపిక చేసుకోవాలి. నైటీ ధరించే ముందు స్నానం చేయాలి.
* లేతరంగులో వుండే నైటీల కంటే, ముదురు రంగు నైటీలే చాలావరకూ మాపుకు ఆగుతాయి.
* రెడీమేడ్ నైటీలు కొన్నట్లయితే మరొకసారి వాటిని స్టిచింగ్ చేయించాలి. వంటపని, ఇంటిపని చేసేటప్పుడు నైటీ ధరించినట్టయితే దుమ్ము, మసాలాలు నైటీకి తుడుచుకోకూడదు.
* పలుచని నైటీలను ధరించినప్పుడు ఖచ్చితంగా పెట్టీకోట్, బ్రా ధరించాలి. నైటీలను ధరించేముందు శరీరానికి సెంట్ స్ప్రే చేసుకుంటే మంచిది. నైటీ ధరించేముందు స్నానం చేయాలి.
* నైటీలని ఎప్పుడూ శుభ్రంగా ఉతికి, ఐరన్ చేసి, కొద్దిగా పెర్‌ఫ్యూమ్ చల్లి, ఫ్రెష్‌గా వుంచుకోవాలి. ఇంట్లో ధరించేదే కదా, రాత్రిపూట వేసుకునేదే కదా అని నిర్లక్ష్యం వహించవద్దు.

**డి. భరణి**

వాళ్ళబ్బాయి నరసింహరాయుడు అయితే అటువంటి మర్యాదలు కూడా ఎందుకని పరాయి ఊరువాళ్ళయితే ఆ ఊళ్ళోని ఏ హోటల్లో మంచి భోజనం దొరుకుతుందో, దాని ఖరీదెంతో వివరించి చెబుతాడు. వాళ్ళు కంపెనీ ఇమ్మని బలవంతం పెడితే వాళ్ళకు తోడు వెళ్ళి సుష్టుగా లాగిస్తాడు.

ఈ చదువులు కాదుకానీ సుబ్బారాయుడుకు తలప్రాణం తోకకొస్తున్నది. తను ఆ కాలంలో పి.యు.సి. చదువుకున్నాడు ఫ్రీగా. కానీ నేడు తన పిల్లల్ని డిగ్రీ చదివించాలంటే గుండెలు అదురుతున్నాయి. ఏవేవో ఫీజులు కట్టాలి. పుస్తకాలు కొనాలి. నోట్సులు కొనాలి. మళ్ళీ గైడ్లు కూడా కొనాలట. ఇంకా కొన్ని సబ్జక్టులకైతే ట్యూషన్లు కూడా పెట్టాలిట!

పైగా యూనిఫారములు, డ్రస్సులు, పిక్‌నిక్‌లు. వైదేహి ఒకనాడు తను ట్యూషన్ పెట్టించుకుంటానని డబ్బులడిగింది. "నాన్నా! నాకు ఈ మ్యాథ్స్ అర్థం కావడం లేదు. ట్యూషన్లు పెట్టించండి."

"అయ్యో! అయ్యో! అన్ని వేలు టర్మ్ ఫీజులని కాలేజీలకు కడుతున్నదీ ఎందుకే! వాళ్ళు చెప్పి చస్తారని కదా! మళ్ళీ ట్యూషనేంటి నా తలకాయ." వాపోయాడు సుబ్బరాయుడు.

"నిజమే! చెబుతారు, కానీ వందమందికి ఒకేసారి చెప్పేసరికి నేను కన్‌ఫ్యూజ్ అవుతున్నాను. ట్యూషన్‌లో అయితే పర్సనల్‌గా చెబుతారు" బేలగా చెప్పింది.

"నీ మొహం! మొన్న పేపరు చూడలేదూ! ట్యూషన్ చెబుతాను రమ్మని ఒక లెక్చరరు ఓ స్టూడెంటుకు కడుపు చేశాడు. లోకం చాలా చెడ్డది. నువ్వు ఎర్రగా బుర్రగా ఉన్నావు. ఎవడన్నా నీ చెయ్యి పట్టుకున్నా, నువ్వు కాలు జారినా నీకు ఇంక పెళ్ళి కాదు. ఆత్మహత్యే శరణ్యం" అని సెలవిచ్చాడు.

వైదేహికి దాంతో లేని భయం పట్టుకుని పరీక్ష ఫెయిలయింది.

నరసింహరాయుడు గబుక్కున ప్రేమ వలలో చిక్కుకుంటాడేమోనని ముందు జాగ్రత్తలు చాలా చెప్పాడు.

"ఒరేయ్ సింహా! నువ్వు ఈ ప్రేమ ప్రేమ అంటే ఎవతె వెంటన్నా పడ్డావో నీ విలువ పడిపోతుంది. కనీసం పది లక్షలు కట్నం నీకు రావాలి. నువ్వు పిచ్చి వేషాలు వేశావంటే అది కాస్తా పోతుంది. జీవితాంతం ఏడుస్తూ కూర్చోవాలి. అందుకని బుద్ధిగా చదువుకుంటూ బొద్దుగా తయారవ్వు. నీ పెళ్ళి సంగతి నేను చూసుకుంటాను" అని హితోపదేశం చేశాడు.

అందుకు పుత్రరత్నం "నాన్నా నాకామాత్రం తెలీదా! నేను ప్రేమించినా నీ కంటే పదిరెట్లు అస్తి ఉన్నదాన్నే ప్రేమిస్తాను కానీ దార్నపోయే దానయ్య కూతుర్ని, అడుక్కుతినే బ్రహ్మయ్య కూతుర్ని ప్రేమించను" అని హామీ ఇచ్చాడు.

పెళ్ళాం సుబ్బలక్ష్మి ఎప్పుడన్నా పట్టుచీర అడిగితే "ఎర్రిమొహమా! బోల్డు డబ్బు తగలేసి పట్టుచీర ఎందుకే? నాలుగొందల్లో బెంగుళూరు సిల్కు వస్తుంది. దానికి కావాలంటే కాశ్మీరు సిల్కు అని స్టిక్కరు అంటిద్దాం. ఆ మిగిలిన డబ్బు నీ పేరు మీద బ్యాంకులో వేస్తాను వడ్డీ వస్తుంది" అని చెప్పి ఓ నాసిరకం చీర కొనిపించి తృప్తిపరిచేవాడు.

పోనీ అతగాడు మంచి డ్రస్సు వేసుకుని తిరుగుతున్నాడా అంటే అదీ కాదు. సాధారణంగా తన చేతుల మీదుగా తనకు బట్టలు కొనుక్కోడు. ఏ బావమరుదులు, బంధువులో ఏదో ఒక సందర్భంలో బట్టలు

పెడతారుగా వాటిని దాచుకుని కుట్టించు కుంటాడు. కొందరి దగ్గర కుట్టుకూలి కూడా అడిగి తీసుకుంటాడు. బట్టలు ఇచ్చినంత మాత్రాన ఎవడు కుట్టించుకుంటాడు. ఆ కుట్టుకూలీ మీ బాబు ఇస్తాడా" అని దబాయించి దగ్గర డబ్బులు తీసుకుంటాడు.

ఒకసారి ఏం జరిగిందంటే -

ఆ రోజు సుబ్బలక్ష్మికి యమ సీరియస్ అయింది. మామూలు హాస్పిటల్‌లో చేర్పిస్తే వాళ్ళు చేతులెత్తేశారు. వెంటనే స్టార్ సూపర్ హాస్పిటల్లో చేర్పించారు.

రెండు రోజుల తర్వాత తేల్చేశారు. కిడ్నీలు సరిగా పనిచేయడం లేదని డయాలిసిస్ చేయాలని.

అర్జెంటుగా కీడ్నీలు తీసి కొత్తవి పెట్టాలని చెప్పారు. దాత దొరికితే దాదాపు రెండు మూడు లక్షలు ఖర్చు కావచ్చు అని తేల్చి చెప్పారు. కానీ ఎంత ఆపరేషన్ చేసినా బ్రతికే అవకాశం నలభై శాతం అని ఆ పైన దేవుడి దయ అని చెప్పేశారు.

సుబ్బారాయుడుకి కాళ్ళు చేతులు ఆడలేదు. భార్యకు సీరియస్ అయిందని కాదు, డాక్టరు చెప్పిన బిల్లు గురించి ఆపరేషన్ జరిగితే రాబోయే ఖర్చు గురించి.

"ఏవండీ నాకు ఆపరేషన్ చేయిస్తారా భయంగా ఉంది" దీనంగా అడిగింది సుబ్బ లక్ష్మి.

"నీ దుంపతెగ నీకెందుకే భయం? నేను భయపడి చావాలికానీ, చచ్చేదానివి నిమిషాల మీద సుఖంగా చావకుండా ఇలా రోజూ కాల్చుకు తింటూ బిల్లుల మీద బిల్లులు వేస్తూ నా జేబు, నా ఇల్లు గుల్ల చేస్తున్నావు కదుటే!" తెగ బాధపడ్డాడు.

"జబ్బు నా చేతిలో ఉందిటండీ! ఎందు కొచ్చిందో ఏమో!" నీరసంగా చెప్పింది సుబ్బ లక్ష్మి.

"ఖచ్చితంగా ఎంతో పాపం చేసుంటావు. అందుకే ఇలా జరిగింది" తేల్చి చెప్పాడు సుబ్బారాయుడు.

"ఉండొచ్చు లేకపోతే నీ లాంటి మొగుడు నాకెందుకు దొరుకుతాడు?" అని మనసులో అనుకుంది పైకి తలూపుతూ.

"ఇంతకీ నీ పుట్టింటివాళ్ళు ఒక్కళ్ళు కనపడరేమీ వాళ్ళ కడుపు మాడ! ఇంత జబ్బుచేసి నువ్విలా బాధపడుతుంటే నీ తమ్ముడుగానీ, అన్నగానీ, అమ్మగానీ గుమ్మం తొక్కలేదు. ఏం మనుషులో ఏమిటో!! ఆరా తీశాడు.

"పెళ్ళయి పాతికేళ్ళు కావస్తున్నది. ఇంకా వాళ్ళపైన కసి, కోపం ఎందుకండీ?" బాధపడింది.

"కసి కాదే! మా నాన్న తెలివితక్కువ తనంతో నాకు రావాల్సిన కట్నం మా నాన్నకు వట్టి మాయమాటలు చెప్పి మాయచేసి సగానికి సగం తగ్గించేశాడు మీ నాన్న. తరువాత ఆస్తిలో వాటా ఇస్తాడేమో అనుకుంటే చిప్ప చేతికిచ్చాడు" సుబ్బారాయుడు చెప్పాడు.

"ఛ ఛ! ఇప్పుడు మీకు దేవుడేం అన్యాయం చేశాడండి. మీరు పట్టింది బంగారమై లక్షలు సంపాదించారు నా కాలు మహత్యం వలన. ఇంకా మా వాళ్ళు పెట్టాలని ఎదురు చూస్తారా?" కోపంగా అడిగింది.

"నాన్నా! విష్ణువు పాలసముద్రంలో శయనిస్తున్నా గొల్లభామల పాలు, పెరుగుకు ఆశపడి వాళ్ళిళ్ళల్లో జొరబడి దొంగతనం చేశాట్ట కృష్ణుడిగా. ఎదుటివారి సొమ్ము ఎవరికైనా తీపి అని ఒక కవి చమత్కరించాడు. అందువలన నీకు తాతగారి ఆస్తిపైన కన్ను పడింది" చెప్పాడు కొడుకు.

"ఛీ ఈ రోజుతో డిశ్చార్జి చేయించి మీ పుట్టింటికి పంపించేస్తాను. ఛస్తావో, బ్రతుకుతావో వాళ్ళిష్టం" చెప్పాడు.

ఆ తరువాత సుబ్బలక్ష్మి ఏడ్చింది... మొత్తుకుంది. అయినా అతని మనసు చలించలేదు. ఆపరేషన్ చేయించే స్తోమతు తనకు లేదన్నాడు. ట్రీట్‌మెంటు కూడా ఇప్పించలేనన్నాడు. కావాలంటే హోమియో మాత్రలు ఇప్పిస్తానన్నాడు.


చివరికి కొడుకును తీసుకుని సుబ్బలక్ష్మి పుట్టింటికి చేరింది. అవమానాలపాలైంది. కానీ వాళ్ళు మరీ కసాయివాళ్ళు కాదు. కన్నవాళ్ళు కాబట్టి అన్న తన కిడ్నీ ఒకటి దానమిచ్చి ఆపరేషన్ చేయించి బాగుచేయించాడు.

వాళ్ళకు ఓ మూడులక్షలు వదిలింది. బాగుకాగానే సుబ్బారాయుడు సుబ్బలక్ష్మిని పంపించమని అడిగాడు. వాళ్ళు వచ్చి దించి వెళ్ళిపోయారు.

ఈ మధ్య సుబ్బారాయుడుకు మనసు బాగుండటం లేదు. పక్కింటి సుబ్బారావు కొడుకు అప్పారావు అమెరికా వెళ్ళాడు. లక్షలు సంపాదిస్తున్నాడు. కొంత తండ్రికి పంపిస్తు న్నాడు. తన కొడుకుకు ఆ యోగం పట్టలేదే అని చింత పట్టుకుంది. నిరాశ, నిస్పృహలు మిగిలాయి.

నరసింహరాయుడు అమెరికా పోవడానికి ప్రయత్నించలేదు. పోవడం పైన ఆయనకు నమ్మకం లేదు.

"అమెరికాలో ఏముంది బూడిద! మన దేశంలో ఏం తక్కువైంది. జీతాలు మనకంటే తక్కువే ఇస్తున్నారు. కాకపోతే ఆ డాలరును ఇండియాకు పంపితే నలభైరెట్లు రూపాయల వుతున్నాయి. అమెరికాలో అమెరికన్‌లాగా బతికితే మనం అడుక్కుతినాల్సి వస్తుంది. కడుపు కొట్టుకుని పిసినారిలాగా దాస్తే డబ్బుకు విలువ పెరుగుతుంది. కానీ అక్కడ మనల్ని సెకండ్‌క్లాస్ సిటిజన్సులాగా చూస్తారు. దాని



కంటే మనదేశంలోనే రాజాలాగా సంపాదించవచ్చు" చెప్పాడు.

"ఎలాగా?" అన్న సందేహం సుబ్బారాయుడుకు కలిగింది.

"ఏముంది మనకున్న డబ్బుల్ని నాలుగు రూపాయలకుగానీ ఐదు రూపాయల ధర్మ వడ్డీకిగానీ తిప్పితే కడుపులో చల్ల కదలకుండా పది సంవత్సరాల్లో మిలియనీరు అయిపోవచ్చు" నరసింహరాయుడు సెలవిచ్చాడు.

కొడుకు తెలివితేటలకు ముచ్చటపడిపోయాడు సుబ్బారాయుడు. కానీ సందేహించాడు. "తీసుకున్నవాడు మనకు పంగనామం పెడితే ఏం చేస్తావు?"

"వాడి తాట తీస్తాను. నా సంగతి నీకు తెలీదు" అని మీసం మెలేశాడు నరసింహరాయుడు.

"నిజమే! కానీ వడ్డీ వ్యాపా రంలో డబ్బులయితే వస్తాయి కానీ పేరు ప్రతిష్ఠలు రావు కదురా!" అనుమానించాడు.

"నాలుగు ఎంగిలిమెతుకులు పడేస్తే మన తరపున బాకాలు ఊదేవాళ్ళు చాలామంది తయా రవుతారు" పచెప్పాడు.

ఏది ఏమైతేనేం వడ్డీవ్యాపారం మూడు పువ్వులూ ఆరు కాయ లుగా వర్ధిల్లుతూ ఉండగా సుబ్బారాయుడుకు గుండెనెప్పి వచ్చింది.

ముందు చిట్కా వైద్యం చేసుకున్నాడు. తరువాత పంచ దార మాత్రలు మింగాడు. ఫ్యామిలీ డాక్టరుకు కబురు చేశాడు. ఆయన తక్షణం ప్రైవేట్‌హాస్పిటల్లో చేరమన్నాడు. కానీ ముందు తను ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు.

వాళ్ళు సూది దగ్గర నుంచి అన్నీ తెచ్చుకోమని రాశారు. అన్నీ తెచ్చుకుంటూ తోటివాడికి, వార్డు బోయ్‌కు, నర్సులకు, డాక్టర్లకు చేతులు తడపాల్సి వచ్చింది.

ఇంత చేసినా డబ్బు వదిలినా జబ్బు మటుకు వదలలేదు.

చివరికి సుబ్బారాయుడుకు వైద్యం చేస్తున్న డాక్టరు ఫలానా నర్సింగుహోములో చేరు, నీకు తప్పనిసరిగా ఆపరేషన్ చేయాలని సెలవిచ్చాడు. ప్రాణాలతో పని కాబట్టి సుబ్బారాయుడుకు భయం పట్టుకుంది.

"ఒరే నర్సిగా! డాక్టరుబాబు ఏమన్నా డురా?" కొడుకును అడిగాడు.

"ఏముంది నాన్నా! ఇంటికొచ్చి రెస్టు తీసుకుంటే తగ్గిపోతుందన్నాడు" నరసింహ రాయుడు తాపీగా చెప్పాడు.

"అది కాదురా వెధవా! ఫలానా నర్సింగ్ హోములో చేరితే ఆపరేషన్ చేస్తానన్నాడు గదురా. అక్కడికి పోవద్దూ?" సుబ్బా రాయుడు అడిగాడు.

"ఊరికే చెయ్యరుగా – లక్షలతో పని. మనదగ్గరేముంది?"


"అదేంటిరా పది లక్షల్ని వడ్డీకి తిప్పుతున్నావుగదరా?"

"నిజమే. వాళ్ళు ఇప్పుడివ్వ రుగా. ఇంకో సంవత్సరం ఆగాలి. అప్పటిదాకా మన పంచదార మాత్రలు వాడు, వచ్చే సంవత్సరం చూద్దాం. ఈ లోగా ఛారిటీ హాస్పిటల్సుకు అప్లయ్ చేద్దాం. అక్కడ ఫ్రీగా చేస్తారట" చెప్పాడు నరసింహ రాయుడు నిమ్మకు నీరెత్తినట్లు.

ఎట్లాగయితేనేం కొంచెం కుదుటబడి చావుతప్పి కన్ను లొట్ట బోయి ఇంటికి చేరుకున్నాడు సుబ్బారాయుడు.

నరసింహరాయుడుకు మంచి సంబంధాలు చూడసాగాడు. ఈ లోగానే పిడుగులాంటి వార్తను తెచ్చాడు నరసింహరాయుడు.

"నాన్నా! నీ కోడల్ని తెచ్చాను" అని ఓ నల్లతుమ్మమొద్దును నిలబె ట్టాడు తండ్రి ముందు.



## అక్క బాటలోనే...

కరీనాకపూర్ కూడా అక్క కరిష్మాకపూర్ బాటలోనే నడుస్తోందట. టిప్స్ కంపెనీ నిర్మిస్తోన్న ఓ సినిమాలో షహీద్ కపూర్‌తో హీరోయిన్‌గా బుక్కయింది కరీనా. భారీ అంచనాలతో రూపుదిద్దుకుంటోన్న ఈ ప్రేమ కథా చిత్రం సంగతేమో కాని షహీద్, కరీనాలు మాత్రం సినిమాలో పాత్రలకి తగ్గట్టుగానే ప్రేమికుల్లా తిరుగుతున్నారట. కరిష్మాకపూర్ భర్తకి బంధువు కూడ అయిన షహీద్, కరీనాలకి పెళ్ళి జరగవచ్చునే వదంతులు కూడా వినిపిస్తున్నాయి.

"ఎవతెరా ఈమె? మొహంలో కళలేదు. కాంతి లేదు. మన కులం పిల్లేనా?" బాధగా అడిగాడు సుబ్బా రాయుడు నీరుగారిపోతూ.

"మన కులం కాకపోతే ఏం నాన్నా! కాస్తంత హీనజాతి. కన్నె కాకపోతే ఏం? మొగుడు చస్తే ఏం? మనకంటే బోల్డు ఆస్తి ఉంది. ఇద్దరు పిల్లలున్నా మనకి సంబంధం లేదు.

హాస్టల్లో పెరుగు తారు. ఈడు జోడు అంటావా? నాకంటే నాలుగేళ్ళు పెద్దదే. అయితే ఏంటంట? ఇంక పెండ్లి ఖర్చు ఎందుకు దండుగ అని గుళ్ళో తాళికట్టాను నువ్వు హాస్పిటల్లో ఉన్నప్పుడు – "ఆశీర్వదించు నాన్నా!" నరసింహరాయుడు సుబ్బారాయుడు కాళ్ళకు దండం పెట్టాడు.

ఆ రాత్రే సుబ్బారాయుడు లక్షల్ని వదిలేసి పైకి పారిపోయాడు. ✱